తెలుగు దినపత్రిక

# సిద్ధిపేట పవర్

ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న

సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో

పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్: 9866338848

www.siddipetpower.com

బుధవారం 12-03-2025 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు సంపుటి 01 సంచిక 52 వెల : 06 రూ

## రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట

- నూతనంగా నిర్మించిన హుస్నాబాద్ అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- 2 రెండు కోట్ల, 84 లక్షల రూపాయలతో ఆధునిక టెక్నాలజీ తో నిర్మించడం జరిగింది
- శాంతి భద్రతలు ఉన్నప్పుడే రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటు నిస్తుంది
- సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ అధికారులు సిబ్బంది శాంతి భద్రతల గురించి అద్భుతంగా పనిచేస్తున్నారని కొనియాడారు.



సిద్ధిపేట పవర్ దినపత్రిక: హుస్నాబాద్ పట్టణంలో అద్భుతంగా ఆధునిక టెక్నాలజీ తో నూతనంగా నిర్మించిన హుస్నాబాద్ అసిస్టెంట్ కమిషనర్ (ఏసీపీ) కార్యాలయాన్ని గౌరవ తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు గౌరవ పొన్నం ప్రభాకర్ ఎం రమేష్, ఐపీఎస్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపిఎస్ గార్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో శాంతిభద్రతలకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. బాధితులకు సత్వర న్యాయం అందించడానికి పోలీసులు ఎల్లవేళలా ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలు ఏ సమస్య ఉన్నా నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు నేరస్తులపై కఠినంగా వివరించాలి బాధితులకు అండగా నిలవాలని సూచించారు



బాధితులు ఏదైనా సమస్య గురించి పోలీస్ స్టేషన్కు వస్తే హక్కును చేర్చుకుని సామరస్యంగా సమస్యలు పరిష్కరించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. ఏసీపీ కార్యాలయం అద్భుతంగా నిర్మించడం జరిగిందన్నారు. రాబోవు రోజులలో పోలీసులు నూతన టెక్నాలజీ ఉపయోగించి విధులు నిర్వహిస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటే రాష్ట్ర అభివృద్ధి త్వరగా జరుగుతుందని. హుస్నాబాద్ ఎసిపి కార్యాలయాన్ని 2714 ఎస్ఎఫ్టి గ్రౌండ్ ఫ్లోర్ ఎసిపి కార్యాలయం, 2714 ఎస్ఎఫ్టి ఫస్ట్ ఫ్లోర్ ఎసిపి రెసిడెన్స్ మొత్తం ? 2.84 కోట్లతో నిర్మించడం జరిగిందన్నారు. మరియు గ్రౌండ్ ఫ్లోర్ లో ఏసీబీ కార్యాలయాన్ని, మొదటి అంతస్తులో ఏసీపీ బస చేయడానికి అన్ని వసతులతో కలిపి రెసిడెంట్స్ నిర్మించడం జరిగిందని తెలిపారు. ఎం రమేష్ ఐపీఎస్., ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ, నూతనంగా నిర్మించిన ఏసీపీ కార్యాలయాన్ని గౌరవ మంత్రివర్యులు గారిచే ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు ఈరోజు నుండి ఈ కార్యాలయం నుండి ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఏ సమస్యలు ఉ న్న నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

## మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి

- మంత్రి కొండా సురేఖ

సిద్ధిపేట పవర్ దినపత్రిక: సిద్దిపేట:- గ్రామాల్లో మౌలిక వసతుల కోసం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ



అన్నారు. మంగళవారం హైదరాబాదులో ఉమ్మడి మెదక్ జిల్లా సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ప్రతి పల్లె అభివృద్ధికి ప్రజలకు అవసరమాగు రోడ్లు, విద్యాలయాలపై, తాగునీరు, ఇతర మౌలిక వసతులపై కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా ఖర్చులు చేయబోతుందన్నారు.



గ్రామాల్లో జరిగే ప్రతి అభివృద్ధి పని కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా జరగాలని, ఎవరైనా అధికారులు పనిచేయని వారు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం దృఢ సంకల్పంతో పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో టీపీపీసీసీ ప్రెసిడెంట్,బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,, మంత్రి వర్యులు లు శ్రీ ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజానర్సింహ , మైనమ్ పల్లి హనుమంత రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి మెదక్ జిల్లా లో ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జి లు పాల్గొన్నారు,

## మాట తప్పుతున్న సిఎం

- టీజీపిఎస్ సి ద్వారా గ్రూప్ 1,2,3 లో పరీక్ష ఫలితాలను విడుదల మాదిగ ఉపకులాలకు అన్యాయం
- ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎంఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరసన దీక్ష

సిద్ధిపేట పవర్ దినపత్రిక: టీజీపిఎస్ సి ద్వారా గ్రూప్ 1,2,3 లో పరీక్ష ఫలితాలను విడుదల చేయడం ద్వారా మాదిగ మాదిగ ఉపకులాలకు అన్యాయం జరుగుతుందని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ , ఎమ్మెస్పి, ఎం ఎస్ ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ 30 సంవత్సరాల ఉద్యమ పోరాటంలో జనాభా తమాషా నిష్పత్తి ప్రకారంగా ఎస్సి ఏబిసిడి వర్గీకరణ జరగాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తుంటే ఆగస్టు 1 తేదీ 2024 నాడు సుప్రీంకోర్టు రాష్ట్రాల వారిగా వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చిందన్నారు. నిండు అసెంబ్లీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి ఉద్యోగాల నియామకాలు చేపడతామని హామీ ఇచ్చి ఇచ్చిన మాటను తప్పి టీజీపిఎస్ సి ద్వారా గ్రూప్ 1,2,3 లో పరీక్ష ఫలితాలను విడుదల చేయడం ద్వారా మాదిగ మాదిగ ఉపకులాలకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇందుకు నిరసనగా సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఆఫీసు వద్ద నిరసన దీక్ష చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లి గారి యాదగిరి మాదిగ, పేరక పరుశరాములు మాదిగ,జిల్లా అధికార ప్రతినిధి చుంచు రమేష్ మాదిగ, ఎమ్మేస్పి సిద్దిపేట జిల్లా అధ్యక్షులుసామ్రాట్ ప్రకాష్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి పిన్నింటి శ్రీహరి, జిల్లా ఉపాధ్యక్షుడు కందికట్ల రాజు, జిల్లా సహాయ కార్యదర్శి రడం రాజు, భోగి కనకయ్య, మచ్చ సామెల్, ప్రసాద్ మాదిగ మాదాసు బాబు, దెబ్బెట శ్రీనివాస్, బాకురి అశోక్, కళాకారుల జిల్లా ఉపాధ్యక్షుడు అందేలి బాలరాజు, రవి,శ్రీను, జుట్టు రజినీకార్, తదితరులు పాల్గొన్నారు.




## అప్పుల విషయంలో దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి

- ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశనం
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశనం
- కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేస్తూ హామీలు నెరవేర్చడం లేదని విమర్శ
- అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చిన కేసీఆర్

అప్పుల విషయంలో కాంగ్రెస్ చేస్తోన్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో ఆయన అధ్యక్షతన బీఆర్ఎస్ శాసన సభా పక్ష సమావేశం జరిగింది. రేపటి నుండి జరగనున్న సెంబ్లీ, మండలి సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా అప్పులు చేస్తూ కూడా హామీలను నెరవేర్చడం లేదని ఆయన విమర్శించారు. రైతు బంధు, సాగునీరు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్నారని మండిపడ్డారు. హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని ఆయన అన్నారు. ప్రభుత్వానికి సరిపడా సమయం ఇచ్చామని ఆయన అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రజల గొంతుకగా ప్రభుత్వాన్ని నిలదీయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని కేసీఆర్ పేర్కొన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంపై తప్పుడు నిందలను తిప్పికొట్టాలని సూచించారు. బీసీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతుగా గొంతును వినిపించాలని పేర్కొన్నారు. గురుకుల పాఠశాలలు నిర్వీర్యమవుతున్నాయని, దీనిని ప్రశ్నించాలని కేసీఆర్ అన్నారు. ఆరు గ్యారెంటీల హామీలపై, దళిత బంధు నిలిపివేయడంపై అసెంబ్లీలో నిలదీయాలని ఆయన సూచించారు.



సిద్ధిపేట పవర్
12-03-2025

# నీళ్లు ఇవ్వలేదు...

## ఎండిన పంటలకు నష్టపరిహారమైన ఇవ్వండి



సిద్ధిపేట పవర్ దినపత్రిక: సాగునీరు అందక ఎండిపోయిన పంటలకు ఎకరాని రూ.20 వేల చొప్పున పంట నష్టపరిహారం రైతులకు అందించాలని యువజన నాయకులు నిమ్మ నిఖిల్ రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..ఎండిపోయిన పంట పొలాల రైతంగానికి నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్ష కాలంలో పంటలు సాగు చేసిన రైతులకు యాసంగి పంటకు అవసరమైన సాగునీరు అందిస్తామని ప్రకటనలు చేశారని, ఇక నీళ్లు వస్తాయని ప్రచారం చేయడంతో రైతులు గంపెడంత ఆశతో పంటలు సాగుచేసుకున్నారని అన్నారు. తీరా సమయానికి ఒక్క చుక్క నీళ్ల అందించడం లేదని, నీళ్లు లేక పంటలు ఎండిపోతుంటే రైతులు కన్నీటి పర్వతమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ఇబ్బందులు ఉండవని చెప్పిన నాయకులు ఇప్పుడు యాసంగికి నీళ్లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంతంతమాత్రంగానే ఉందన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు.

# కెసిఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలల

## కన్నా ఖైదీలను ఉంచే కారాగారాలే నయం

సిద్ధిపేట పవర్ దినపత్రిక: భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ( యు ఎస్ ఎఫ్ ఐ) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రానికి 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న నూతనంగా ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ లలో గుండ్ల చెరువు మండల పరిషత్ ప్రైమరీ పాఠశాల ఉర్దూ పాఠశాల అలాగే అక్కనపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుడిగందుల రవి, చంద్లాపురం మధులు మాట్లాడుతూ ఖైదీలను ఉంచే కారాగారాలన్న వీటికంటే విశాలంగా వెంటిలేషన్ తో ఉంటుంది కానీ చదువుకునే విద్యార్థులు, రేపటి పౌరులు నేడు చదువుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్న పరిస్థితి కెసిఆర్ నగర్లో కనిపిస్తుంది. ప్రైమరీ పాఠశాలలో 150 మంది విద్యార్థులు చదువుతుండగా ఉన్నత పాఠశాలలో హైస్కూల్లో 200 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు కానీ వారికి కేటాయించిన తరగతుల్లో కేవలం 20 మంది





మాత్రమే కూర్చోవడానికి సరిపడా స్థలం ఉంది. క్లాస్ రూమ్లలో కనీసం కరెంట్ సప్లై లేదు, ఫ్యాన్లు లేవు, లైట్లు లేవు, బెంచీలు లేవు. అమ్మాయిలకు అరకొర బాత్రూంలు ఉన్నాయి కానీ అబ్బాయిలకు ఒక్క బాత్రూం కూడా లేకపోవడం వల్ల వాళ్లు రోడ్లపైకి వెళ్లే పరిస్థితి నెలకొంది. వర్షం పడ్డ, ఎండ కొట్టినా కూడా బయటే ఉండి మధ్యాహ్న భోజనాన్ని తినే పరిస్థితి వారికి కనీసం రేకులతో నిర్మించిన డైనింగ్ హాల్ లేదు, వంట వండటానికి మధ్యాహ్న భోజన కార్మికులు ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ వంట చేసే పరిస్థితి ఉంది. విద్యార్థులు ఆడుకోవడానికి గ్రౌండ్ లేదు, ఈ పాఠశాలలు పూర్తిగా ప్రజల కోసం కట్టించిన డబుల్ బెడ్ రూమ్ లలో నడుస్తున్నాయి. దీనివల్ల విద్యార్థులు వెంటిలేషన్ లేకపోవడం వల్ల కరెంటు సప్లై కూడా లేకపోవడం వల్ల బోర్డు మీద రాసేవి కూడా కనపడనంత చీకటిగా ఆ రూములు ఉన్నాయి. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు కట్టించడానికి నిధులు కేటాయించారు కానీ విద్యార్థుల చదువు కోసం సొంత పాఠశాలలను కట్టించకపోవడం అనేది చాలా బాధాకరం. విద్యార్థులు రావట్లేదని ప్రభుత్వ పాఠశాలను మూసివేయడం ఒక పరిస్థితి అయితే విద్యార్థులు వచ్చినా కూడా ఇందులో కూర్చోవడానికి కూడా స్థలం లేదు అని ఆ విద్యార్థులను వెనక్కి పంపే పరిస్థితి ఈ కేసీఆర్ నగర్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కనబడుతుంది. గతంలో కలెక్టర్, డీఈఓ వచ్చి చూసారు కానీ సరిపడా నిధులు లేకపోవడం వల్ల సొంత భవనాల నిర్మాణం ఇప్పటికీ ప్రారంభం కాలేదు . ఇటువంటి దయానీయమైన, దారుణమైన పరిస్థితుల్లో ప్రభుత్వ విద్యాసంస్థలు నడవడం అనేది రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి పెద్ద మచ్చగా నిలుస్తుంది కాబట్టి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ గారు, స్థానిక జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ యొక్క విద్యార్థుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా వారికి సొంతభవనాలను నిర్మిస్తే విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుంది లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి రోడ్ల మీదే కూర్చొని చదువుకునే కార్యక్రమాలను చేపడతామని అన్నారు... ఈ కార్యక్రమంలో వినయ్, శ్రావణ్, రాజు పాల్గొన్నారు.

# ఘనపురం రైతుల జల హారతి

## - కేసీఆర్, హరీశ్ రావుల ఫ్లెక్సీకి పాలాభిషేకం

సిద్ధిపేట పవర్: రంగనాయక సాగర్ కుడి కాలువ ద్వారా గోదావరి జలాలు మోయ తుమ్మెద వాగు(అక్కెనపల్లి పెద్దవాగు)లోకి ప్రవహించి గణపురం చెక్ డ్యామ్ మత్తడి దూకి నంగునూరు, అక్కెనపల్లి చెక్ డ్యాంలలోకి ప్రవహిస్తుండడంతో రైతులు మంగళవారం జల హారతి కార్యక్రమం నిర్వహించారు. బీ





ఆర్ ఎస్ నాయకులు కరెడ్ల లక్ష్మారెడ్డి, అల్లూరి విజయేందర్ రెడ్డి, అల్లూరి అనిల్ రెడ్డి, కలువల రాజు, చిటికెల శేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రఘుపతి రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో రైతులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుల ఫ్లెకీలతో గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేసీఆర్, హరీశ్ రావు చిత్ర పటాలతో కూడిన ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీమంత్రి తన్నీరు హరీశ్ రావుల కృషి వల్ల మోయ తుమ్మెద వాగులో చెక్ డ్యామ్ ల నిర్మాణం జరిగి భూగర్భ జలమట్టం పెరిగిందన్నారు. కేసీఆర్, హరీశ్ రావులు పట్టించుకోకపోతే ఈ ప్రాంతం ఏనాడో ఎడారిగా మారి రైతుల బతుకులు దుర్భరంగా తయారయ్యే పరిస్థితి ఉండేది అన్నారు. వారి కృషి వల్లనే ఒకప్పుడు కనీసం ఒక్క పంటను కూడా పండించుకోలేని పరిస్థితుల్లో ఉన్న తాము ప్రస్తుతం రెండు పంటలు సాగు చేస్తున్నామని తెలిపారు.

# జర్నలిజంలో కలుపు మొక్కలను ఏరివేస్తాం

సిద్ధిపేట పవర్: పవిత్రమైన జర్నలిజం వృత్తిని నాశనం చేస్తున్న కలుపు మొక్కల్లాంటి నకిలీలను ఏరివేసి, వృత్తికి పూర్వ వైభవం తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు. మంగళవారం నాడు శంకర్ పల్లి మండల పరిధిలో గల ప్రగతి రిసార్ట్స్ లో జరిగిన యూనియన్ రంగారెడ్డి జిల్లా మహాసభకు ఆయన విశిష్ట అతిథిగా హాజరై ప్రసంగించారు. జర్నలిజం పట్ల ఎలాంటి అవగాహన లేని కొన్ని శక్తులు టీవీ లోగోలను, ప్రభుత్వ గుర్తింపు లేని పత్రికలను సృష్టించుకొని, జర్నలిస్టులుగా చెలామణి అవుతూ, బ్లాక్ మెయిల్ దందాలకు పాల్పడుతూ పబ్బం గడుపుతూ వృత్తి పవిత్రతను, గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని విరాహత్ అలీ ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి శక్తుల కదలికలపై ఇప్పటికే తమ సంఘం కన్నేసి పెట్టిందని, వారిని పట్టుకొని చట్టపరంగా తగిన శిక్ష విధించేందుకు పగడ్బంది చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. విలువలు, ఐక్యత, పోరాటాలు, త్యాగాల కలయికతో డెబ్భై ఏండ్ల క్రితం ఆవిర్భవించిన



తమ సంఘం ఆ స్ఫూర్తితోనే నేటివరకు పనిచేస్తూ, జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం అవిశ్రాంతంగా లెక్కలేనన్ని పోరాటాలు చేస్తున్నట్లు ఆయన అన్నారు. తాము ఏ పార్టీకో, ఏ ప్రభుత్వానికో వత్తాసు పలికేది లేదని, జర్నలిస్టుల సంక్షేమమే తమ ఏకైక లక్ష్యమన్నారు. గతంలో నిజామాబాద్ జిల్లాలో జర్నలిస్టు మల్లెపూల నరేందర్ పోలీసుల-నక్సలైట్ల యుద్ధంలో చిక్కుకొని, వారి కాల్పుల్లో మృతి చెందిన ఘటనపై, రంగారెడ్డి జిల్లాలో అధికార పార్టీ నేతల భూభాగోతాన్ని వెలుగులోకి తెచ్చిన జర్నలిస్టు గులాం రసూల్ ను పోలీసులు ఎన్కౌంటర్ చేసిన సంఘటనపై, మెదక్ లో జర్నలిస్టు యాదగిరిని కల్లు మాఫీయా హత్య చేసిన సంఘటనపై, నల్లగొండ జిల్లా ఆలేరులో జర్నలిస్టు శ్రీధర్ రెడ్డిని నక్సలైట్లు కాల్చి చంపిన ఘటనపై దేశ స్థాయిలో పోరాటాలు చేసి, ప్రభ్యత్వాల మెడలు వంచి, విచారణలు జరిపించి నిందితులకు



సరైన బుద్ధి చెప్పిన ఘనత తమ సంఘానికే దక్కిందని విరాహత్ అలీ స్పష్టం చేశారు. అలాగే జర్నలిస్టులపై, మీడియా సంస్థలపై జరిగిన ఎన్నో దాడులను పోరాటాలతో ఎదుర్కొన్న చరిత్ర తమకు ఉందన్నారు. ముఖ్యంగా యాజమాన్యాల దృష్టిలో అంటరాని వాళ్లుగా పరిగణించబడిన గ్రామీణ ప్రాంత విలేఖరులకు అక్రెడిటేషన్లు సాధించి, వారికి వర్కింగ్ జర్నలిస్టులుగా గుర్తింపు కల్పించిన ఘనత తమ సంఘానిదేనని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల సాధన కోసం మరిన్ని రాజీలేని పోరాటాలు చేస్తామని విరాహత్ అలీ భరోసా ఇచ్చారు. ఇంకా ఈ మహాసభలో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ స్టీరింగ్ కమిటీ సభ్యులు, మన తెలంగాణ పత్రిక సంపాదకులు దేవులపల్లి అమర్, బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నేత పట్లోళ్ల కార్తిక్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, ఐజేయు జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె.సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శులు కె.శ్రీకాంత్ రెడ్డి, జి.మధు గౌడ్, రాష్ట్ర కోశాధికారి యం.వెంకట్ రెడ్డిలతో పాటు రంగారెడ్డి జిల్లాకు చెందిన దాదాపు 450 మంది జర్నలిస్టులు హాజరయ్యారు.

# శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాలు!!

సిద్ధిపేట పవర్ దినపత్రిక: అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 వేడుకలు: మహిళభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో బచావో భేటీ పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈరోజు అనగా 11.03.2025 న కలెక్టరేట్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజరై మహిళా దినోత్సవం ప్రాముఖ్యత గురించి మాట్లాడటం జరిగింది. ప్రతి మహిళ ధైర్యంగా అన్ని రంగాల్లో ముందు వుండాలని, రోజు రోజుకు మారుతున్న పరిస్థితి లకు అనుగుణంగా రోజు వారి నైపుణ్యాలను పెంపొందించుకుంటూ అందుబాటులో వున్న అన్ని వనరులను ఉపయోగించుకుంటూ మహిళలు మరింత శక్తి వంతం గా మారాలని మాట్లాడటం జరిగింది. ఆడ మగ తేడా లేకుండా అందరూ సమానం అనే భావనతో ముందుకు వెళ్లాలని, జెండర్ సెన్సిటివిటీ తో వుండాలని మాట్లాడటం జరిగింది.అలాగే ప్రతి మహిళ సాధికారత వైపు అడుగులు వేసే దిశగా ప్రతి మహిళా కూడా సమానత్వం దిశగా ముందుకువెళ్ళలని, అసమానతలు లేకుండా ,లింగ వివక్షత లేకుండా అందరూ సమానం అనే ధోరణితో వుండాలనే విషయాన్ని మాట్లాడటం జరిగింది. ప్రస్తుతం మహిలలకు అందుబాటులో వున్న హక్కులను, చట్టాలను గురించి మాట్లాడటం జరిగింది. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ చట్టం గురించి ముఖ్య అతిది మాట్లాడటం వివరించడం జరిగింది. ప్రతి విభాగం లో మహిళలకి బెస్ట్ ఎంప్లాయ్ గా గుర్తిస్తూ , అలాగే వివిధ నైపుణ్యాలు గా విద్యార్థులకు మరియు రిటైర్డ్ అయినా అంగన్వాడి టీచర్ & హెల్పర్ కి సన్మానం చేయడం జరిగింది. భేటీ బచావో భేటీ పడవో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సిగ్నేచర్ క్యాంపెయిన్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ , జిల్లా సంక్షేమ అధికారి అగ్రికల్చర్ ఆఫీసర్ , హార్టికల్చర్ ఆఫీసర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ గారు, షీ టీం & భరోసా ఇన్చార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ గారు, జిల్లా కొఆపరేటివ్ ఆఫీసర్ ,SETWIN కో ఆర్డినేటర్ గారు, ప్రకృతి NGO foundar SWORD NGO CEO సీడీపీవో తదితరులు పాల్గొన్నారు.

